# వ్యాస కౌముది




## సాహిత్య నమూనాలు

వెల్చేరు చంద్రశేఖర్

***సెక్స్ – మతం; మతం సెక్స్ ను ఎప్పుడూ కాదనలేదు అయితే దానికి కొన్ని నియమనిబంధనలు ఏర్పరిచింది. అది పాటించని వాళ్ళని వేరు ముద్రలేసింది. ప్రత్యేకులుగా పరిగణించింది కానీ వాళ్ళ ఫిలాసఫీని విచ్చలవిడితనంగా పరిగణించింది. అంతేకాదు “ఆనందమిదే నోయీ సఖా ఆగదు కాలం మనేది కొద్దికాలం క్షణాల ఇంద్రజాలం” ఇంద్రజాలంతో లోబరుచుకున్న జాణ అనో, అదో వశీకరణ విద్య అనో తేల్చి, స్త్రీ దే తప్పు అని తేల్చేయడం, దాన్ని సభ్య సమాజం అనుకుంటున్న వారు నిజమే అని వంతపాట పాడుతున్న సమయంలో, స్త్రీ ఇంద్రజాల ఆనందం పొందిన పురుషుడికి ఆ బాధ్యత లేదా? అనే ప్రశ్నకు వుంది నేనా ఇంద్రజాల క్షణాల ఆనందం కోసమే జీవించాను, అని ధైర్యంగా చెప్పి రంకు కాదు అంటూ రంకె వేసినవాడు చలం!***

***అంతే కానీ స్త్రీ విముక్తి ... స్త్రీవాదానికి ఆయనకీ ఏ సంబంధం లేదు.***



# స్వేచ్ఛ – విముక్తి

చలం నమూనా

జీవితం ఎందుకు?

చలం సమాధానం

ఆనందానికి!.. సెక్స్ ద్వారా కలిగే ఆనందానికి.... స్వేచ్ఛ లో సెక్స్ ద్వారా కలిగే ఆనందానికి!

చలం సృష్టి లేదా మోడల్ (నమూనా) కేవలం విధ్వంసకరంగా వున్నాయి. అన్న ఆక్షేపణ వుంది.

స్వేచ్ఛ అంటే విశృంఖలత అని, అర్ధం చెప్పుకున్నారు. అదే నిజమని నమ్మారు. ఇలా నమ్మని వాళ్ళని బూర్జువాలని ప్రచారం చేశారు. .

ఇక్కడ మనం కొంతసేపు సాహిత్యంలో బూతు లేదా సెక్స్ గురించి అవలోకిస్తే బూతు అని ఎందుకన్నానంటే ఆ రోజుల్లో వేసిన ముసుగు అవసరం ఇప్పుడు లేదు.

"ఎదురైన అనుభవాలతో తన కాలాన్నీ, సమాజాన్నీ మించి ఆలోచించగలిగిన రచయితలలో చలం తప్పక ఉంటాడు." (వివిన మూర్తి).

ఎదురైన అనుభవాలు ఏమిటి? చలం జీవితంలో అనుభవాలు ఏమిటి అనేవిషయం పక్కనపెట్టి, ముందుగా ఫ్రాయిడ్ చెప్పిన దాన్ని పరిశీలిస్తే "అచేతనం (unconscious) గురించి అందరికి తెలుసు అదో చెత్తబుట్ట అవసరంలేని స్మృతులు, అందులోవేసి వాటిని అక్కడే కుళ్లబెట్టాలి. కానీ దాగిన ఉద్వేగాలు(ఎమోషన్స్) సజీవంగానే ఉంటాయి, అవి ప్రభావితం చేస్తాయి. మానవుడి ప్రవర్తనలో ఏది సత్యం? ఏది అభాస? అనే ప్రశ్న బయలుదేరి నిజాయియితి కొలతలు మారాయి, హిడెన్ రియాలిటీ లేదా గుప్త వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. మనిషిని ఆ మనిషి ప్రతిబింబింప చేసే, స్వాప్నిక, లయింగిక చేతన, అచేతనల మనోవిశ్లేషణ పూర్తిగా వేరుచేసి చూడాలని అనుకోకుండా, దాని విస్తృతి, అవసరం ఏర్పడి సమాజాన్ని చికాకుపెట్టాయి" ...చికాకు పెడతాయి మరి ఈ సమాజాన్ని నిర్మి0చిన నిర్మాతలు లైంగిక చేతన అచేతనల విషయంలో గోప్యత చూపిస్తూ ఒక పరిధి దాటి విస్తరింప చెయ్యనివ్వ లేదు. ఆ మర్యాదని కోలోనియల్ సాహిత్యం, తత్వశాస్త్రం అధిక్షేపించాయి. ఆలా జరిగిందనడానికి ఉదాహరణే చలం.

"లైంగిక పునరుక్తి రంగాలలో గందరగోళం ఆధునికులకు సనాతనులకు మధ్య ఘర్షణ జరిగి, అనేక సందేహాల్ని రేపింది" వోల్గా చెప్పిన వివరణ పరిశీలిస్తే, ఇంతకు ముందులేని గందరగోళం ఇప్పుడెందుకు కలిగింది అన్న ఆలోచన వస్తుంది. ఓకే త్రాటిపై ఏదో తనదైన అవగాహనతో నిర్మించుకుని, నడుస్తున్న భారతీయ సమాజం కోలోనియల్ సాహిత్య

ప్రభావం, పాశ్చాత్య సామాజిక స్వేచ్ఛ (ఇందులో విశృంఖలత ఉండదు ) కొత్తగా దిగుమతి చేసుకుని పోల్చి చూసుకుని భ్రమలో ఇదే నవీనత, అని జరిగిన సాహితీ సృష్టి నిజంగానే కొంత గందరగోళంగా ఉంటుంది

చలం కథలలో ఈ చెత్తబుట్ట కాంక్షస్ ఎక్కువగా కనిపిస్తుంది కానీ చాలామంది విమర్శకులు ఇది హిందూ వివాహ కుటుంబ వ్యవస్థలో అభాసగా పురుషాధిక్యంలో క్రూరమైన పార్శ్వముగా చూపించారు. కానీ స్త్రీ లు కూడా క్రూరంగా వున్న ఉదంతాలు లేవా....అన్ని కుటుంబాలు పురుషాహంకారమేనా?

ఇష్టం లేని వ్యక్తితో సంసారం చేస్తూ, ఇంటిచాకిరీతో సతమతమౌతూ అనేకరకాలుగా పరాయికీ కరణకు గురై, తననూ తన్శ్రమను చూసుకుని అది అర్థంకాక ఎవరిమీద తిరగబడాలో యెట్లా తిరగబడాలో తెలియక తాను నాశనం అవుతూ వున్నా ఇల్లాలు గా మణి (( అచేతనలో శక్తి వంతురాలని, తెలివైనది ఉత్సాహవంతురాలు అయిన స్త్రీ --- పెళ్ళై పరాయికీకరణ చెందింది. బానిస అయింది, అన్న ఆలోచన రేపెట్టబడింది ) మణి కథ పేరు, పాత్ర పేరు)

“ప్రేమ పునాది లేకుండా ఆదర్శాలకోసం చేసుకునే వివాహాల్లో ఆ ఆదర్శాల మత్తు దిగగానే మానవ స్వభావపు చీకటికోణాలు వెలువడతాయి” (జలసీ కథ మీద.. వోల్గా విమర్శ)

పై రెండింటిలోనూ ఆడదాని సైకలాజికల్ డిజార్డర్ ఒకదాంట్లో, రెండో దాంట్లో మగాడి సైకాలాజికల్ డిజార్డర్ కనిపిస్తాయి. కానీ రెండింటిలోనూ బాధితురాలు ఆడదే అదే చలం నమూనాల్లో అబద్ధం ( ఇక్కడ నాకు కాంతం కథలు జ్ఞాపకం వస్తాయి. అవి కుటుంబంలో ఆడదాని పాత్ర యెంత హృద్యంగా చిత్రీకరించబడిందో!)

ప్రత్యేకతలు తేడాలు.. ప్రత్యేకత వేరు చలం రచనలలో ప్రత్యేకత ఫ్రాయిడ్ చెప్పిన అచేతన చెత్తబుట్ట ప్రభావం అది సమాజాన్ని పెడుతున్న చికాకు, అంతవరకూ సరే అనుకోవచ్చు, కానీ తేడా మొత్తం హిందూ వైవాహిక స్త్రీ పురుషుల సంబంధాలు ఓ విధమైన సైకలాజికల్ అభాసులనడమే, తప్పుడు ప్రతిపాదన అందుకే ఈ మోడల్ స్తుతికి పాత్రమైనా నిందగా మిగిలిపోయింది.

ఎందుకంటె

సాంప్రదాయంలో వచ్చిన సాహిత్యంలో శృంగారం లేదనా? బత్రుహరి, శ్రీనాధుడు, కవిచౌడప్పా వేమన, అన్నమయ్య ---. చెప్పినవి పరిశీలిస్తే అనేక కోణాలలో వాళ్ళు యెంత సమతుల్యంతో ఆలోచించారో అనిప్పపిస్తుంది.

శ్రీనాధుడు పురుషాహంకారంతో చెప్పినపద్యం

హైమగ్రావనితంబ భూరికచ భారాభీరలున్మత్తలున్
కామాంధల్ వెలనాటి కోడె విధవల్ కాకుళ్ల తిరునాళ్ల లో
మా మాంధాతయు భీమసేనుడు హిడింబా నందనుండోపీతే
ఏమోగాని తెమల్పజాల రితరుల్ హేలా రతిక్రీడ లన్

అదే శ్రీనాధుడు స్త్రీ స్వేచ్ఛ ని స్త్రీ దృక్పధం లో

"సరసుడుకాడో? "... జాణ  రతి సంపద లేదో సమృద్ధి  రూపమో

మరుని జయించు ... మోహమో అసమానమే ఇన్నియు కల్గి

జారవై తిరిగెదవేల బాలా? అతిధీరవు ప్రౌఢవు నీ వెరుంగవే

నెర గృహ మేధి అన్ పలుకు నీచముతోచె కొరంతదే సుమీ

పై పద్యం జాగ్రత్తగా పరిశీలిస్తే

స్నేహితు(రాలు ... "సరసుడుకాడో? "

ఇల్లాలు ..... జాణ

స్నేహితు(రాలు .... రతి సంపద లేదో

ఇల్లాలు....... సమృద్ధి

స్నేహితు(రాలు ..... రూపమో

ఇల్లాలు..... మరుని జయించు

స్నేహితు(రాలు ...... మోహమో

ఇల్లాలు..... అసమానమే

స్నేహితు(రాలు ..... ఇన్నియు కల్గి జారవై తిరిగెదవేల బాలా

ఇల్లాలు..... అతిధీరవు ప్రౌఢవు నీ వెరుంగవే నెర గృహ మేధి అన్ పలుకు నీచముతోచె కొరంతదే సుమీ

(భర్తే సర్వస్వము అను మాట నీచంగా తోచింది అదే కొరత! అందుకే ...ఈ స్వేచ్ఛ )

ఇందులో చెప్పిన కారణం చలం, స్వేచ్ఛావాదానికి యెంత అన్వయిస్తుందో ఆలోచించాలి.

తాళ్లపాక అన్నమాచార్య

మరుని నగరిదండ మా యిల్లెరుగవా

విరుల తావులు వెల్లవిరిసేటి చోటు

॥పల్లవి॥

మఱు(గు మూ(క చింతల యిల్లెఱు(గవా

గుఱుతైన బంగారుకొండల సంది

మఱపు దెలివి యిక్క మాయిల్లెఱు(గవా

వెఱవక మదను(డు వే(టాడేచోటు

॥మరు॥

మదనుని వేదంత మాయిల్లెఱఁగవా

చెదరియు జెదరని చిమ్మఁ జీఁకటి

మదిలోన నీవుండేటి మాయిల్లెఱఁగవా

కొదలేక మమతలు కొలువుండేచోటు

॥మరు॥

మరులుమ్మెతల తోఁట యిల్లెఱఁగవా

తిరువేంకటగిరిదేవుఁడ నీవు

మరుముద్రల వాకిలి మాయిల్లెఱఁగవా

నిరతము నీ సిరులు నించేటిచోటు

యోనియందే పుట్టి యోనికి రుచి జేసి

చన్ను కుడిచి పెరిగిచన్ను దట్టి

సృష్టిలోని నరుడు సిగ్గెరుంగని జీవి

విశ్వదాభిరామ వినురవేమ

విశ్వామిత్రుడు వేమన జీవితాలు చలం జీవితంలా ఆ కోవలోకి చెందినవారే.

సమాజానికి, నీతికి, ధనానికి, మర్యాదకి, ప్రధానమైన నాగరితకు దూరంగా జీవించడం.

ఉదాహరణ .......మైదానం

చలం కాల్పనికత స్త్రీ పురుష సంయోగం మీదే .......

అది పెద్ద సంస్కరణ అయి కూర్చుంది. కానీ చలం మోడల్ లో అబద్ధం అదే!

"ఈశ్వరుడు, కర్మ, నీతి, మోక్షం, పునర్జన్మల, అభిప్రాయాలని మరిపిస్తే కానీ ఇండియా ముందుకు సాగదు (మ్యూజింగ్స్-4 ) " అలా అన్న చలం భగవద్గీతకి వ్యాఖ్యానం చేస్తూ మమేకం చెందాలి. ఒక్క సెక్స్ పరంగానే కాదు అన్నాడు

మోడల్ మార్చుకున్నాడు.

మైదానం నుండి భగవద్ గీత వరకూ చలం ప్రయాణంలో మోడల్ లో అబద్ధం తగ్గుతూ వచ్చింది. అంటే అమిత శ్వేచ్ఛకి(విశృంఖలతకి) హద్దులు ఏర్పడడం మొదలయింది.


ఎలా అంటే అమీనా

"సబ్బుతో కడుక్కున్న చేతులు అడ్డం వచ్చాయి నిన్ను తాకడానికి" అంటే కాస్మటిక్ సంస్కరణకాదు కావాల్సింది. అని చెప్పడమేకదా !

“ఎక్కడివాళ్లు అక్కడే....ఒక్క అమీనా తప్ప,”

చిత్త ప్రవృత్తి ఎన్ని అడ్డదారులు తొక్కినా ....ఇన్నర్ సెల్ఫ్ వేరు ...అన్నజ్ఞానం ఏర్పడి వుంటుంది. తను సృష్టించిన మోడల్ లో అబద్ధం కనుగొన్న వులికిపాటు చలం లో కనిపిస్తుంది

చలం నమూనా లో కొత్త మలుపు వుంది. ఆలోచనవుంది. కానీ నమూనాలో సమగ్రత, సంఘ అస్తిత్వంకి ఉండవలసిన సామాన్య హేతువు లోపించింది! ఇది అంతో కొంతో ఐయాన్ రాండ్ లో కనిస్తుంది. ఆవిడ ఇలా స్వేచ్ఛగా ఉండడం, ప్రదర్శన, ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ అనుకుంది. కానీ నీ స్వేచ్ఛా ప్రదర్శన సమాజం నియమాలని, అది నిర్మించిన వారి ఇంటెలెక్చ్యువల్ ప్రాపెర్టీలో చొరబడినట్లు కాదా? అప్పటి సమాజానికి దాని మనుగడకి వివిధవర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మార్పులు చేసుకుంటూ ఎదిగిన వ్యవస్థ, కాలక్రమేణా స్వార్ధపువ్యక్తుల క్రూరత్వానికి బాలి అవచ్చు, అందులో స్త్రీపాత్ర నిర్వహణ ఒకటి, ఆ నిర్వహణ ఆమెకి వున్న పరిధులు, వాటినుండి విముక్తి, అది అవసరమా? ఎంత వరకు సాధ్యం! అన్న నిర్మాణాత్మకమైన ఆలోచన లేకుండా పరిధి చెడ్డది, అనే నిర్ణయం చెప్పేసి, దానికి విరుగుడు, స్వేచ్ఛా సృష్టి, అతి స్వేచ్ఛ సృష్టి (గౌరీ లంకేష్) అనే స్త్రీ స్వేచ్ఛ అనే అంశంతో మొదలై .....కేవలం స్వేచ్ఛ అనే దిశగా ప్రయాణం సాగించింది. అది ఈ నమూనా గొప్పతనం, లోపం కూడా!



ఈ లోకం లోని  బాంధవ్యాల్లో, కృత్రిమమైన అస్తిత్వం మీద అసహ్యం ..... చలంలో రగిలిన జ్వాల కేవలం అంత:కరణకి సంబంధించిందే,  అందుకే అర్ధం మీద ఆర్ధిక సంబంధాల మీద చలం కి ఆలోచన రగలలేదు.

అందుకే చలం నమూనా స్వేచ్చనుండి   కేవలం స్వేచ్చ లేదా విముక్తి దిశగా, అనంతమైన ప్రేమగా, మానుషత్వం నుండి  మానవత్వం  ఆధారంగా వొక జిజ్ఞాసగా  సాగింది. (అరుణ )

అందుకే ఈ నమూనాలో " నేర్చుకోడంకాదు ముఖ్యం అనుభూతి ముఖ్యం" అని ప్రతిపాదించబడింది

సౌందర్యం అనుభవైకమా? ఆరాధ్యమా?

"ఆత్మవికాశానికి సహకరించని సృష్టి  వృధా " ( ఊర్వసి ) ఏ సృష్టి?  రచయితదా? లేక ప్రకృతి దా?

ఈ అస్పష్టతవల్ల చలం నమూనా lying with approximation లో పడిపోయింది.

ఎందుకంటే?

ఆత్మవికాసం ...ఏ మనిషికి ఆ మనిషే చేసుకోవాలి.

మమేకం చెందడం యెవరి ఆత్మతో వారే చెందగలరు.

ప్రకృతి, సృష్టి నేర్పించే బాద్యత తీసుకోదు.. దానిని పరిశీలిస్తూ గమనిస్తూ దానినుండి నేర్చుకునే భాధ్యత మనదే

కామిగా స్వీయానుభూతి, స్వేచ్చకోసం వెంపర్లాడి, మోక్షగామిగా ముగిసిన చలం నమూనాలలో ఆఖరి ప్రశ్న...........?

జీవితమంతా (కల్పనే) కలే నంటావా? (ఊర్వసి)

చలం ఆలోచనల్లో కొన్ని గమనిస్తే

ఈ ఆనందం ఎక్కడ దొరుకుతుంది? చలం అంటాడు: "నిజమైన ఆధ్యాత్మికానుభవమంటే తనని, తన ఆత్మో, ఏదో, తను అనే దాన్ని ఈ విశ్వ చైతన్యంతో ఏకం చెయ్యగలగడం- లోకంలోని ఆనందాన్నంతా తనదిగా అనుభవించడం. అది అందనప్పుడు అట్లా తనని మరచి ఐక్యమయ్యే ఆనంగం ఈ ప్రేమలోనూ, కొంతవరకు శృంగారంలోనూ గాక ఎక్కడా దొరకదు."

అంతరంగలో నిరంతరం దహిస్తున్న తపన వెలితి: స్త్రీ, ఆ వెలితిని పూరించుతుందనీ, ఆ తపనని తీర్చుతుందనీ ఆశించాడు. "నా ప్రేమాదర్శం నన్ను కాలుస్తోంది. యెవరో స్త్రీయే నాకు స్వర్గం ద్వారం తెరుస్తుందని నమ్మకం మాత్రం నాలోంచి పోలేదు. కానీ యే స్త్రీ నాకు తృప్తినివ్వలేదు. ఏది అనుభవించినా బయటినించేగాని, surface నించేగాని నన్ను లోపల ఏదీ కదల్చలేదు" అని రాసుకున్నాడు, చలం.

జీవించటంలో గొప్ప ఆనందముంది. దీన్ని జనం ఎందుకు పాడుచేసుకుంటారు? ఇంత కౌటిల్యం, క్రౌర్యం, నిర్దయా తమ చుట్టూ ఎందుకు సృష్టించుకుంటారు? ఒకరి స్వేచ్ఛ నొకరు అడ్డుకుని, ఒకరిమీద ఒకరు అధికారం చెలాయించి జీవితాలెందుకు దుఃఖ భాజనాలు చేసుకుంటారు? "తెల్లారిలేస్తే పప్పు, పిడకలు, మళ్ళు, చీకరలు, అలుకులు, అధికారాలు, మూలుగులు, మురుకులు— ఇవన్నీ వొదిలి సూర్యోదయాన్ని చూసి నవ్వే మనోవ్యవధి, సంతోషం,ఉత్సాహం ఎప్పుడు కలుగుతుంది మానవులకి!"

ఇక్కడే చలం ఆలోచనలు తప్పుగా వెళ్లాయి ...తాను స్వేచ్ఛ తీసుకుంటూనే పెళ్లి చేసుకున్నాడు పిల్లల్ని కన్నాడు

లైంగిక పునరుక్తి రంగాలలో గందరగోళం సనాతనులకు ఆధునికులకూ మధ్య ఘర్షణ జరుగుతువుంది. తప్పు అలాంటిది ఏది జరగలేదు సనాతనులు..కళావంతుల్ని సృష్టించుకున్నారు. కళావంతులు సెక్స్ వర్కర్స్ మాత్రమే కారు

వాళ్ళు సంగీత సాహిత్యాలలో కక్కోక శాస్త్రంలో నిష్ణాతులు. వాళ్ళని సెక్స్ వర్కర్ల స్థాయికి కొందరు స్వార్ధపరులు దిగజార్చారు. కొన్ని నిబంధనలతో కూడిన మర్యాదలని డబ్బు అధికారం వుపయోగించి అధిగమించారు. దానితో అది సంస్కారాన్ని కోల్పోయింది   అయితే అదో కులంలా తయారయేసరికి కొంత చికాకుపడ్డారు.

★★★★